# విద్యాసాధన నికష - నిర్మాణం, నిర్వహణ, విశ్లేషణ

1. విద్యార్థి అభ్యసన ప్రగతిని ఓ శాస్త్రీయమైన విధానంలో తెలియజేయడానికి ఉపాధ్యాయుడి బోధన విజయాన్ని తెలుసుకోవడానికి ఉపయోగపడేది?

జ. మూల్యాంకనం

2. విద్యా కార్యక్రమంలో అతిముఖ్యమైన ఘట్టం మూల్యాంకనం అని చెప్పినవారు?

జ. నార్మన్ గ్రీన్లండ్

3. విద్యార్థుల ప్రగతిని పరీక్షించడంతో పాటు ఉపాధ్యాయుని బోధన విజయాన్ని తెలియజేసేది?

జ. మూల్యాంకనం

4. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మాత్రమే కాకుండా పరిపాలనలో ప్రభుత్వ విధానాలను రూపొందించడంలో, ఉద్యోగ విఫణిలో అవసరాల గురించి సమాచారాన్ని అందించడంలో జవాబుదారీతనాన్ని వహింపచేసేది?

జ. మూల్యాంకనం

5. విద్యార్థుల అభ్యసన ప్రగతికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు వారి తల్లిదండ్రులకు అందించడంలో ప్రముఖ పాత్రను పోషించేది?

జ. మూల్యాంకనం

6. విద్యలో ప్రధానమైంది?

జ. 1) బోధన 2) పరీక్ష 3) పునఃబోధన

7. విద్యార్థుల ప్రగతిని మార్కుల రూపంలో, కచ్చితమైన గణనలో సూచించడాన్ని లేదా సాధనను మార్కుల రూపంలో తెలుసుకోవడాన్ని ఏమంటారు?

జ. మాపనం

8. విద్యార్థి సాధించిన ఫలితాలకు విలువ కట్టడం లేదా ఆఫలితాల ఆధారంగా నిర్ణయాలు చేయడం?

జ. మూల్యాంకనం

9. విద్యా లక్ష్యాలు ఎంత వరకు సాధించింది, ఏ స్థాయిలో ఉన్నది తెలియజేసేది?

జ. మూల్యాంకనం

10. సాధనకు పరిమాణాత్మక విలువలను తెలియజేసేది?

జ. మాపనం

SAKSHI

11. విద్యార్థుల ప్రవర్తనలో ఉన్న మార్పులను తెలియజేసేది?

జ. మూల్యాంకనం

12. ఉపాధ్యా బోధన సామర్థ్య, నైపుణ్యాలను, విద్యార్థి అభ్యసన సామర్థ్యం, నైపుణ్యాలను తెలుసుకోవడానికి ఉపకరించేది?

జ. మూల్యాంకనం

13. ఉపాధ్యాయుడు తాను విద్యార్థిలో ఆశించిన ప్రవర్తనా మార్పును తెలుసుకునేందుకు తాను ముందుగా రూపొందించిన బోధనా లక్ష్యాల ఆధారంగా మూల్యాంకనాన్ని చేపడతారు కాబట్టి దీన్ని ఏమంటారు?

జ. లక్ష్యాధార మూల్యాంకనం

14. మూల్యాంకనం తర్వాత విద్యార్థి అంత్య ప్రవర్తనలో ఆశించిన మార్పు కలుగలేదని తెలిస్తే ఉపాధ్యాయుడు ఆయా అంశాలను తిరిగి బోధించాల్సి ఉంటుంది దీన్నేమంటారు?

జ. పునః బోధన లేదా సవరణ బోధన

15. మూల్యాంకన పద్ధతులు ఎన్ని రకాలైనప్పటికీ వాటిలో అంశాల ద్వారా ఉపాధ్యాయుడు నిర్ణయించుకునే లక్ష్యాల ఆధారంగా అవి ఉన్నప్పుడు వాటిని ఏమంటారు?

జ. లక్ష్యాధార పరీక్షలు

16. విద్యార్థుల సామర్థ్యాల్లో వ్యత్యాసం ప్రస్ఫుటంగా గోచరిస్తుంది. అయితే ఈ విధమైన వ్యత్యాసాలు కలిగిన విద్యార్థుల అభ్యసన ప్రగతిని అంచనా వేయడానికి ఉపయోగపడేవి?

జ. సామర్థ్య ఆధారిత పరీక్షలు

17. విస్తృతంగా తరగతి గదిలోని వివిధ రకాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయుడు తయారుచేసిన పరీక్షలను ఏమంటారు?

జ. ఉపాధ్యాయనిర్మిత పరీక్షలు

18. ఉపాధ్యాయ నిర్మిత పరీక్షలకు మరో పేరు?

జ. అనియత పరీక్షలు

19. వయసు, లింగం, తరగతి వంటి ప్రమాణాలను అనుసరించి వ్యక్తిగతంగాను, సామాజికంగాను, విద్యా ప్రమాణాలను కచ్చితంగా నిర్ణయించడానికి విద్యార్థిపై ప్రయోగించి శాస్త్రీయంగా, విశ్లేషణాత్మక విధానంలో రూపొందించిన పరీక్షలను ఏమంటారు?

జ. ప్రామాణిక పరీక్షలు

20. అన్ని స్థాయిల వారికి, ఇతర తరగతుల వారికి ఉపయోగపడే విధంగా, తులనాత్మక అధ్యయనాలు, పరిశోధనలు చేయడానికి ఉద్దేశించిన పరీక్షలు?

జ. ప్రామాణిక పరీక్షలు

21. అత్యంత విశ్వసనీయత, సాధికారిత, కచ్చితత్వం కలిగి ఆచరణాత్మకంగా ఉండే పరీక్షలు?

జ. ప్రామాణిక పరీక్షలు

22. ఎక్కువ నాణ్యత కలిగి, ప్రశ్నపత్రంలోని అంశాలను పరీక్షించి కాఠిన్యత విలువలను, విచక్షణా శక్తిని అనుసరించి ప్రామాణికృతం చేసిన పరీక్షలు?

జ. ప్రామాణిక పరీక్షలు

23. పరీక్ష నిర్వహణకు సంబంధించిన నిర్దేశాలు స్పష్టంగాను, కచ్చితంగాను ఉండడం వల్ల గణనలను ఇవ్వడం కూడా కచ్చితంగా ఉండే పరీక్షలు?

జ. ప్రామాణిక పరీక్షలు

24. ఉపాధ్యాయులు తరగతి బోధనలో విద్యార్థి అభ్యసన ప్రగతిని ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి ఉపయోగించే పరీక్షలు?

జ. మౌఖిక పరీక్షలు

25. విద్యార్థుల్ని వ్యక్తిగతంగా పరీక్షించేందుకు ఉపయోగపడే పరీక్షలు?

జ. మౌఖిక పరీక్షలు

26. ఉపాధ్యాయుడు-విద్యార్థి ఇరువురు తమ బోధనాభ్యసన అనుభవాలను మెరుగుపరచుకునేందుకు సహకరించేవి?

జ. మౌఖిక పరీక్షలు

27. విద్యార్థిలో స్వతంత్ర ఆలోచనను ప్రోత్సహించే పరీక్షలు?

జ. మౌఖిక పరీక్షలు

28. ప్రాథమిక స్థాయి పిల్లలకు ఎక్కువగా ఉపయోగపడే పరీక్షలు?

జ. మౌఖిక పరీక్షలు

29. ఉపాధ్యాయుడు తన బోధనను వెనువెంటనే పరీక్షించుకొనుటకు దోహదం చేసే పరీక్షలు?

జ. మౌఖిక పరీక్షలు

30. విద్యార్థులు ఆలోచనలను, భావనలను, రాతపూర్వకంగా వ్యక్తీకరించడానికి ఉద్దేశించినవి?

జ. రాత పరీక్షలు

31. విద్యార్థుల్లో ఉన్న వైయుక్తిక భేదాలను అనుసరించి అన్నిస్థాయిల వారిని పరీక్షించడానికి తోడ్పడే పరీక్షలు?

జ. రాతపరీక్షలు

32. ఎక్కువ మందిని పరీక్షించడానికి, ఉపయోగపడే పరీక్షలు?

జ. రాతపరీక్షలు

33. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయడానికి ఉపకరించే పరీక్షలు?

జ. రాతపరీక్షలు

34. విద్యార్థి సాధించిన బోధనాలక్ష్యాలన్నింటిని సమగ్రంగా పరీక్షించేవి?

జ. లక్ష్యాత్మక పరీక్షలు

35. విద్యార్థులను పరీక్షించే విధానంలో విద్యార్థుల భావాలు ప్రభావితం కాకుండా లక్ష్యాత్మకతను/ విషయనిష్టతను కలిగి ఉండే పరీక్షలు?

జ. లక్ష్యాత్మక పరీక్షలు

36. స్వల్పకాల వ్యవధి సమాధాన ప్రశ్నలు అని వేటిని అంటారు?

జ. లక్ష్యాత్మక పరీక్షలు

37. విద్యార్థి ప్రశ్నలకు తగినటు వంటి సమాధానాలను ఓ పదంలో గాని, వాక్య రూపంలో గాని తెలియజేసే పరీక్షలు?

జ. లక్ష్యాత్మక పరీక్షలు

38. వ్యాసరూప పరీక్షల్లో ఉన్న లోపాలను తొలగించి, వాటిలో ఉన్న ఆత్మాశ్రయత/ వ్యక్తి నిష్ఠత స్థానంలో విషయ నిష్ఠతకు ప్రధాన పీఠాన్ని వేసిన ప్రశ్నలు?

జ. లక్ష్యాత్మక పరీక్షలు

39. బట్టీ అభ్యసనను తొలగించి ప్రాథమిక స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు ఉపయోగపడేవి?

జ. లక్ష్యాత్మక పరీక్షలు

40. తక్కువ సమయంలో ఎక్కువ మందిని పరీక్షించే పరీక్షలు?

జ. లక్ష్యాత్మక పరీక్షలు

41. ఏ పరీక్షల్లో విశ్లేషణాత్మక, విమర్శనాత్మక ఆలోచనకు భావ వ్యక్తీకరణకు తావు లేదు?

జ. లక్ష్యాత్మక పరీక్షలు

SAKSHI

42. లక్ష్యాత్మక పరీక్షలు ఎన్ని రకాలు?
జ. 5 రకాలు

43. జ్ఞానం లక్ష్యాన్ని మాత్రమే పరీక్షించే ప్రశ్నలు?
జ. బహుళైచ్ఛిక ప్రశ్నలు

44. సమాధానాల్లో సరైన భాగాన్ని ఏమంటారు?
జ. కీ

45. సమాధానాల్లో సరికానటువంటి సమాధానాల్ని ఏమంటారు?
జ. వికర్షణీయాలు

46. ఎక్కువ మందిని తక్కువ సమయంలో, ఎక్కువ విషయాన్ని తక్కువ సమయంలో పరీక్షించే ప్రశ్నలు?
జ. బహుళైచ్ఛిక ప్రశ్నలు

47. ఏ ప్రశ్నల ద్వారా జ్ఞాన లక్ష్యంలోని పునఃస్మరణ అనే స్పష్టీకరణను పరీక్షించవచ్చు?
జ. ఖాళీలను పూరించడం

48. ఏ ప్రశ్నల ద్వారా జ్ఞాన, అవగాహన, వినియోగ లక్ష్యాలను పరీక్షించవచ్చు?
జ. అతి లఘు సమాధాన ప్రశ్నలు

49. సాధన నికషల్లో ఎక్కువగా ఉపయోగించే ప్రశ్నలు?
జ. అతి లఘు సమాధాన ప్రశ్నలు

50. ఒక్క మాట, ఒక్క వాక్యం, ఒక్క పదం, చిహ్నం, సంకేతాలతో సమాధానాలిచ్చేవి?
జ. అతి లఘు సమాధాన ప్రశ్నలు

51. జతపరిచే ప్రశ్నల ద్వారా విద్యార్థుల్లో ఏ లక్ష్యాన్ని పరీక్షించొచ్చు?
జ. అవగాహన

52. బహుళైచ్ఛిక ప్రశ్నలు, ఖాళీలు, లఘుసమాధాన ప్రశ్నలు, జతపరచడం ఏ రకానికి చెందినవి?
జ. లక్ష్యాత్మక పరీక్షలు

53. సత్య-అసత్య ప్రశ్నల ద్వారా ఏ లక్ష్యాన్ని మాత్రమే పరీక్షించొచ్చు?
జ. జ్ఞానం

54. సత్య- అసత్య ప్రశ్నల్లో ఊహకు అవకాశం ఎంత శాతం ఉంటుంది?
జ. 50 శాతం

55. వ్యక్తిగత అభిప్రాయాల్ని, న్యాయ నిర్ణయాలను వ్యక్తీకరించడానికి బాగా ఉపయోగపడే ప్రశ్నలు?

జ. వ్యాసరూప సమాధాన ప్రశ్నలు

56. విషయానికి సంబంధించిన నిర్వచనాలు, సూత్రాలు, ధర్మాలు, లక్షణాలను పరీక్షించే ప్రశ్నలు?

జ. లఘు ప్రశ్నలు

57. పోలికలు, భేదాలు, ఉదాహరణలకు సంబంధించిన ప్రశ్నలు ఎందులో ఉంటాయి?

జ. లఘుప్రశ్నలు

58. ఆత్మాశ్రయత తక్కువ, విశ్వసనీయత ఎక్కువ ఉండే ప్రశ్నలు?

జ. లఘు ప్రశ్నలు

59. ఉపాధ్యాయుడు విద్యా కార్యక్రమంలో విద్యార్థుల విద్యా ప్రగతిని, నిర్ణయించిన లక్ష్యాల సాధనను కనుక్కోవడానికి రూపొందించింది?

జ. విద్యాసాధన నికష

60. ప్రశ్నాపత్రాన్ని తయారు చేయడంలో ముఖ్యంగా ఎన్ని అంశాలకు భారత్వ ప్రాముఖ్యత ఇవ్వాల్సి ఉంటుంది?

జ. 4 1) విషయ భారత్వం 2) లక్ష్యాల భారత్వం
3) ప్రశ్నరూప భారత్వం 4) కఠినస్థాయి భారత్వం

61. ప్రశ్న పత్ర రూపకల్పనలో ప్రముఖమైన స్థానాన్ని కలిగి ఉండేది?

జ. బ్లూప్రింట్

62. విద్యాసాధన నికష తయారు చేసేటప్పుడు ఉపాధ్యాయుడు ఆయా సమాధాన పత్రాలను గణన చేయడానికి దేనిని కూడా రూపొందించుకోవాలి?

జ. గణన సూచి

63. ఓ విషయానికి సంబంధించి ఆ విభాగంలోని పాఠ్యాంశాలన్నింటిని బోధనల లక్ష్యాలను స్పృశిస్తూ వివిధ రకాలైన ప్రశ్నలను వీలైనంత ఎక్కువ సంఖ్యలో రూపొందించి ఒక దగ్గర కూర్పు చేయడాన్ని ఏమంటారు?

జ. ప్రశ్నల నిధి

64. సరైన ప్రశ్నలను రూపొందించడానికి ప్రశ్నల నిధి ఆవశ్యకమని భావించి ప్రశ్నల నిధి ఉండాలని సిఫార్సు చేసిన కమిషన్?

జ. కొఠారి కమిషన్(1964–66)